# ఛత్రపతి శివాజీ చిరస్మరణీయుడు

అంబర్‌పేట/గోల్నాక : ఛత్రపతి విగ్రహానికి నివాళులర్పిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకుడు బి.వెంకటరెడ్డి

ముషీరాబాద్ : రాంనగర్ ఈ సేవా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

బాంజావాడిలో శివాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు ఠాకూర్ జీవన్‌సింగ్, పాశం రాజేందర్ యాదవ్, పరమేశ్వర్ తాండుకర్ - కార్వాన్

ఛత్రపతి జయంతిని శ్రీ ఛత్రపతి శివాజీ మరాఠా నవయువక్ మండల్ ఆధ్వర్యంలో గౌలిగూడలోని శివాజీ విగ్రహం వద్ద నిర్వహించగా బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్, మాలతా ఫౌండేషన్ చైర్‌పర్సన్ మాధవీలత, మదన్ జాదవ్, దిలీప్, ప్రకాశ్ పాటిల్, వినోద్ షిండే పాల్గొన్నారు. - అబిడ్స్, ఫిబ్రవరి 19

ఇమ్లీబన్ ప్రధానరోడ్డు మార్గంలో ఉన్న శివాజీ విగ్రహానికి మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, దినేశ్ అంబరే, రాజేశ్, వినోద్ గోలేకర్, రాకేష్ షిండే, బీఆర్ఎస్ నాయకుడు క్రాంతి కుమార్, నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. - చాంద్రాయణగుట్ట

శ్రీచైతన్య యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో..

ఇమ్లీబన్ ప్రధాన రోడ్డు మార్గంలో ఉన్న శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సంఘ సేవకుడు పర్వతాల రాజేందర్

- చాంద్రాయణగుట్ట

కాచిగూడ : నగర కార్యాలయంలో శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌతంరావు



మెహిదీపట్నం : ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవాదళ్ మహా శోభయాత్రలో పాల్గొన్న కార్వాన్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మిత్రకృష్ణ, అమర్‌సింగ్

జై భవాని వీర్ శివాజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళ్‌హాట్ , ఇంద్రానగర్‌లో శివాజీ జయంతి సందర్భంగా అధ్యక్షుడు ఎం.రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు మనోహర్ గైక్వాడ్, పవన్, బి.నరేశ్, ఎం.ధన్‌రాజ్, నాయకులు శివాజీ విగ్రహానికి నివాళులర్పించారు. - అబిడ్స్

గౌలిపుర పటేల్‌నగర్ బస్తీలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ ఆలె జితేంద్ర, పెండెం లక్ష్మణ్, సుమన్ ముదిరాజ్, రఘుకాంత్, వెంకటేశ్

శివాజీ జయంతి వేడుకలను బజరంగ్ సేన ఆధ్వర్యంలో నిర్వహించారు. బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు, శ్రీనివాస్ గుప్తా, రజనీ శ్రీరామోజు, యెర్రం శ్రీనివాస్, సునీల్ అగర్వాల్, మనోజ్ మొగలగిద్ది, ప్రాచి జైన్, అభినయ్ తివారి, నరేశ్ పాల్గొని శివాజీ బ్రిడ్జి వద్ద గల శివాజీ విగ్రహానికి నివాళులర్పించారు. - అబిడ్స్

కాచిగూడ : శివాజీనగర్‌లో శివాజీవిగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు

కాచిగూడ : నింబోలిఅడ్డాలో ఛత్రపతి శివాజీ ర్యాలీ ప్రారంభిస్తున్న రమేశ్‌యాదవ్

సుల్తాన్‌బజార్ : గన్‌ఫౌండ్రీ డివిజన్ పరిధిలోని సుల్తాన్‌బజార్‌లో శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు శైలేందర్‌యాదవ్

## సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అన్నారు. సోమవారం ఉదయం జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రోస్‌తో కలిసి ఆసిఫ్‌నగర్, హమ్మద్ నగర్, విజయనగర్‌కాలనీ, మల్లేపల్లి డివిజన్లలో పర్యటించారు. పారిశుధ్య సమస్యపై ఎమ్మెల్యే కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కమిషనర్ యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. - మెహిదీపట్నం, ఫిబ్రవరి 19

## స్లాబు నిర్మాణ పనులు పూర్తిచేయండి

అడిక్‌మెట్ డివిజన్ పద్మకాలనీ నాలా స్లాబు నిర్మాణ పనులు పూర్తిచేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎమ్మెల్యే జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. వర్షాకాలం లోపు పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ ఈఈ సన్నీ పాల్గొన్నారు. - ముషీరాబాద్, ఫిబ్రవరి 19

## పనులు సకాలంలో పూర్తి చేయిస్తాం

ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయిస్తామని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. సోమవారం టోలిచౌకిలో ఎమ్మెల్యే పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. కాలనీల్లో ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కాలనీ వాసులకు సూచించారు. - మెహిదీపట్నం, ఫిబ్రవరి 19

## దాడులను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉన్నది

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 19 : రాజ్యాంగంపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉన్నదని ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కే శ్రీనివాసులు అన్నారు. సోమవారం హనుమాన్ టెక్డీలోని బీసీ సాధికారత భవన్‌లో కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో ఉప్పుమావులూరు సాంబశివరావు (ఉసా)73వ జయంతి సభను నిర్వహించారు. సభలో భాగంగా ' రాజ్యాంగం–ప్రజా పోరాటాలు–ప్రజా దృక్పథం' పై సభ నిర్వహించారు. సభకు ముఖ్యఅతిథిగా ప్రొ. శ్రీనివాసులు విచ్చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కేవై రత్నం, కుల అసమానతల వ్యతిరేక పోరాట సమితి ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య, రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ రాజ్యాంగ విలువలపై మాట్లాడారు. కార్యక్రమంలో రచయిత, జర్నలిస్టు ఇంద్రవెల్లి రమేశ్, కుల అసమానతల వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గురిమిళ్ల రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే చక్రవర్తి, సావిత్రిబాయి పూలే మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సైదమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చైతన్య భారతి, కేఎన్‌పీఎస్ నాయకులు గోవిందు, లక్ష్మయ్య, మోహనకృష్ణ, వెంకటయ్య, కిష్టప్ప పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మెహిదీపట్నం, ఫిబ్రవరి19 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మాసాబ్‌ట్యాంక్ పీఎస్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ చంద గంగాధర్ కథనం ప్రకారం.. దోమలగూడకు చెందిన రంగ కుమారుడు గుగులోత్ చరణ్ (20) కారు డ్రైవర్. సోమవారం మధ్యాహ్నం నాలుగున్నరకు బైక్‌పై బావమరిదితో కలిసి మాసాబ్‌ట్యాంక్ నుంచి ఇంటికి వెళ్తుండగా.. మహావీర్ ఆస్పత్రి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహానికి ఉస్మానియా మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

## రైలు ఢీకొని మహిళ మృతి

కాచిగూడ, ఫిబ్రవరి 19: పట్టాల పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా రైలు ఢీకొని గుర్తు తెలియని ఓ మహిళ మృతి చెందిన ఘటన కాచిగూడ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి కథనం ప్రకారం.. గుర్తుతెలియని ఓ మహిళ (35)సోమవారం ఉందానగర్–బుద్వేల్ రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతిరాలి ఒంటిపై ఆకుపచ్చ రంగు చీర, అదేరంగు జాకెట్ ధరించి ఉన్నదని తెలిపారు. మృతురాలి వివరాల కోసం 8143807592లో సంప్రదించాలని కోరారు.

## వాహనాల దొంగ అరెస్టు

● ఆరు బైకులు స్వాధీనం

గోల్నాక, ఫిబ్రవరి 19: పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో వాహనాలు చోరీ చేసిన ఓ పాతనేరస్తుడిని అంబర్‌పేట పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి ఆరు బైకులను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ డి.మల్లేశ్వరి, ఇన్‌స్పెక్టర్ డి.అశోక్ ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. అంబర్‌పేట ప్రేమ్‌నగర్‌కు చెందిన మచ్చ వెంకట్‌రావు గతంలో సెక్యూరిటీ గార్డుగా పని చేశాడు. జలసాలకు అలవాటు పడ్డ వెంకట్‌రావు గత పదేండ్లుగా రోడ్డు పక్క నిలిపిన ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తూ.. వాటిని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నాడు. గతంలో అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో బైకుల చోరీ కేసులో జైలుకు వెళ్లాడు. అయినా అతడి ప్రవర్తనలో మార్పు రాలేదు. ఇటీవల అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో షేక్ హుసేన్ బైక్ దొంగిలించగా.. అతడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. వెంకట్‌రావును అదుపులోకి తీసుకొని విచారించారు. పోలీసులు అతడి వద్ద నుంచి ఆరు బైక్‌లను స్వాధీనం చేసుకొని, అరెస్ట్ చేశారు.

## అజంతా రైల్లో దొంగతనం

కాచిగూడ, ఫిబ్రవరి 19: అజంతా రైల్లో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికుడి నగదు, బంగారు ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప కథనం ప్రకారం.. కోకోపేట ప్రాంతానికి చెందిన సాయిమనోహర్ అజంతా రైల్లో కాచిగూడకు వస్తూ.. నిజామాబాద్ రైల్వే స్టేషన్‌లో బ్యాగును చూసుకోగా.. బ్యాగులో ఉన్న 40 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 6 వేల నగదు కనిపించలేదు. సోమవారం కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం నిజామాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపారు.

## ఆర్టీవో కార్యాలయంలో.. ఏజెంట్ల హవా

● ప్రైవేట్ వ్యక్తుల జోక్యం ● వాహనదారులకు ఇబ్బందులు

దక్షిణ మండలం బండ్లగూడ ఆర్టీవో కార్యాలయం

టెస్ట్ డ్రైవ్ అనంతరం ప్రైవేట్ వ్యక్తుల చేతిలోకి వాహనదారుల దరఖాస్తులు

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 19 : ఆర్టీవో కార్యాలయంలో మధ్యవర్తులను కలువనిదే పని జరుగడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని నెలలుగా దక్షిణ మండలం బండ్లగూడ ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో ఈ తంతూ సాగుతున్నది. స్థానిక నాయకుల అండతో ఉన్నతాధికారులు రెచ్చిపోతున్నారు. అధికారులను అడిగితే ఫలానా వ్యక్తి నీకు తెలుసా.. అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం వారి తీరుకు నిదర్శనంగా నిలుస్తున్నది. పలుమార్లు అవినీతికి అడ్డగా దక్షిణ మండల కార్యాలయం మారిందనే పేరు ఉండనే ఉన్నది. అయినా.. మార్పు రావడం లేదు.

### ఆర్టీవో కార్యాలయంలో వివిధ సేవలు

లెర్నింగ్, డ్రైవింగ్, డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు, చిరునామా మార్పు, యాజమాన్య హక్కుల బదిలీకి ఎన్‌వోసీ బదిలీ దరఖాస్తుతో పాటు అంతర్జాతీయ డ్రైవింగ్ లైసెన్స్ ఇలా వాహనదారులకు సంబంధించిన ప్రతి సేవలను న్యాయంగా సర్కార్ నిర్ణయించిన ఫీజుకు అధికారులు సేవలను అందించాల్సిన అవసరం ఉన్నది. అయితే అందుకు భిన్నంగా సిబ్బంది ఏజెంట్లకు సహకరిస్తూ చేతికి అందిన కాడికి దండుకుంటున్నారని వాహనదారులు వాపోతున్నారు. దీనికితోడు ఆర్టీవోకు విషయం తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కొందరు వ్యక్తుల చేతుల్లో.. దరఖాస్తులు

కార్యాలయం పరిధిలో ప్రతి రోజు 100 నుంచి 150 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు నమోదు అవుతాయి. కొత్తగా కారు డ్రైవింగ్, ఇతర వాహనాలను నేర్చుకున్న వారు రూల్స్‌కు అనుగుణంగా టెస్ట్ డ్రైవ్ ఇవ్వాల్సి ఉంటుంది. టెస్ట్ డ్రైవ్ పేరుతో బయటి వ్యక్తులకు సంబంధించిన ప్రైవేట్ వాహనాలను అధికారులు ఉపయోగించడం విశేషం. ప్రైవేట్ వ్యక్తులకు సహకరిస్తూ ఒక్కో టెస్ట్ డ్రైవ్‌కు రూ.150 నుంచి 300 వరకు ఏజెంట్లకు ఇచ్చి డ్రైవింగ్ టెస్ట్ నిర్వహిస్తున్నారు. ఇలా వచ్చిన డబ్బుల్లో కారు యాజమనికి ఇంత.. ఆర్టీవో సిబ్బందికి కొంతమేర కమీషన్ పంచుకుంటున్నారు. ఇలా బయటి వ్యక్తులకు సంబధించిన మూడు కార్లు టెస్ట్ డ్రైవ్ ఏరియాలో ఉంచుతున్నారు.

### మద్యం బాబులకు అడ్డగా ..

ఆర్టీవో కార్యాలయం ఆవరణలో మధ్యాహ్నం, సాయంత్రం తేడా లేకుండా మద్యంబాబులకు అడ్డగా మారింది. నిత్యం వచ్చే వారు సొంత వ్యవహారంలా దర్జాగా పనులు చేసుకుంటున్నారు. బీరు, మద్యం బాటిల్ తీసుకువచ్చి కార్యాలయం ఆవరణలోనే పార్టీ చేసుకుంటున్నారు. అయిన ఏ ఒక్కరు ఇది ఆర్టీవో కార్యాలయం అని చెప్పే సాహసం చేయడం లేదు. అధికారులతో సన్నిహిత సంబంధాలు ఉండటం వల్లనే ఆ ధైర్యం వస్తుందని కొందరు సిబ్బంది వాపోతున్నారు. ఆర్టీవో కార్యాలయం సిబ్బందిపై వచ్చిన ఆరోపణల విషయాన్ని ' నమస్తే తెలంగాణ ' ఆర్టీవో సదానందం దృష్టికి తీసుకెళ్లగా నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం కొస మెరుపు.

## 'పది' పరీక్షలకు ఏర్పాట్లు

పదో తరగతి వార్షిక పరీక్షలను పటిష్టంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ముషీరాబాద్ మండల ఉప విద్యాధికారి చిరంజీవి అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విద్యాలయంలో ఎస్సీ, డీవో లకు శిక్షణా, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మండల ఉపవిద్యాధికారి చిరంజీవి, ఉపవిద్యాధికారి బాలు నాయక్, అసిస్టెంట్ కమిషనర్ జూపల్లి నర్సింగ్ రావు హాజరయ్యారు. - చిక్కడపల్లి, ఫిబ్రవరి 19

పాతనగరం చార్కందిల్, ఆగాపుర ప్రాంతంలో చెత్త ఇలా పేరుకుపోయింది. అధికారులు స్పందించి పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

- అబిడ్స్

## 'అమర్ షహీద్ భగత్‌సింగ్' పుస్తకావిష్కరణ

అశోక్ నగర్ సాంస్కృతిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం అశోక్ నగర్ సాంస్కృతిక కేంద్రంలో ప్రముఖ రచయిత జయసూర్య రచించిన ' అమర్ షహీద్ భగత్‌సింగ్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. జాగృతి ఎడిటర్ గోపరాజు నారాయణ రావు, తెలుగు సాహిత్య కళాపీఠం అధ్యక్షుడు ఈటెల సమ్మన్న హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అక్షర శిల్పి కె.రవిప్రభ, బాల చిత్రకారుడు మాస్టర్ శశిధర్‌ను సన్మానించారు. సమావేశంలో నీల్ కమల్ ప్రచురణలు సీఈఓ డాక్టర్ సురేశ్ చంద్రశర్మ, కళా రత్న, భ్రిం, అశోక్‌నగర్ సాంస్కృతిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు బి.రామ్మూర్తి, కార్యదర్శి బి.సూర్యప్రకాశ్, ముదునూరి వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. - చిక్కడపల్లి, ఫిబ్రవరి 19

**PUBLIC CAUTION NOTICE**

The General Public and all concerned in particular are hereby called upon to take the Caution Notice that, my client **SRI. MANDALA SHIVA S/o. MANDALA KRISHNA,** Aged 31 years, Occ: Business, R/o. H.No.13-4-576/16, Ganga Nagar, Sabjimandi, Asif Nagar Mandal, Hyderabad, TS-500067 has entered into an Agreement of sale Dated 9th Nov 2023 with **Sri. MONDAGIRI SWAMY** and **SMT. MONDAGIRI MAHADEVI** both husband and wife R/o. H.No. 13-3-1050/42/A/1, Gangaputra Nagar, Jiyaguda, Hyderabad. TS- 500067 **relating to all that the Open Plot No. 13 in Sy.No. 144 & 145, admeasuring an extent of 219.77 Square Yards (OR) 183.72 Square Meters, Situated at: Attapur Village, GHMC Rajendra Nagar Circle, Ranga Reddy District, T.S.,.** covered by various boundaries herein after referred to as Agreement Schedule Property.

Our client came to know that the said **Sri. MONDAGIRI SWAMY** and **SMT. MONDAGIRI MAHADEVI** are attempting to alienate the above stated Agreement Schedule Property fraudulently, illegally and unilaterally by suppressing the existence of Agreement of sale in order to cause wrongful loss to my client without his knowledge and the same is against the terms stipulated in the said Agreement of sale that is subsisting and a legal notice is already issued to the said persons for specific performance of Agreement.

Therefore, by this notice it is here by informs to the Public at large not to deal with or enter into any transaction/s, Agreement/s, Transfer/s, Assignment's, lease, understanding whatsoever of nature in respect of the Agreement Schedule Property or any part thereof in order to avoid multiplicity of the litigation and to avoid the loss to innocent purchasers. Despite this Public caution notice if any person/body/entity enter into any such transactions relating to the Agreement Schedule Property whatsoever of nature, the same shall not be bind on our client and/or on the Agreement Schedule Property and the same shall be treated as illegal and arbitrary and the same is presumed to have been done at their own risk as to the cost and consequences arising there up on and my clients will not hold back and would initiate appropriate proceedings against all those involved.

**A. VENKATESHWARA REDDY,**
B.E, M.B.A (Corp. Law), LL.M, P.G.D.ADR, P.G.D.CL
Advocate
H.No-17-1-382/K/B/26, Balaji Nagar, Champapet,
Saidabad, Hyderabad,TS-59. PH. No. 9966018000.